రాంనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జ్యోతినగర్‌లోని గోకుల్‌నగర్ చౌరస్తాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

డ్యాం లేక్ పోలీస్‌స్టేషన్ వద్ద బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్‌రావు

ఆనందోత్సాహాలతో పూలపండుగ

- వాడవాడలా మార్మోగిన బతుకమ్మ పాటలు
- ఆడిపాడిన ఆడబిడ్డలు

బతుకమ్మలతో ..

కమాన్‌చౌరస్తా/ హుజూరాబాద్ టౌన్/ జమ్మికుంట/ మానకొండూర్/ మానకొండూర్ రూరల్/ తిమ్మాపూర్/ శంకరపట్నం/ చిగురుమామిడి/ వీణవంక/ సైదాపూర్/ గంగాధర/ కొత్తపల్లి/ రామడుగు/ కరీంనగర్ రూరల్/గన్నేరువరం, అక్టోబర్ 10: జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు గురువారం ఘనంగా జరిగాయి. వాడవాడలా బతుకమ్మ పాటలు మార్మోగాయి. పలు చోట్ల వర్షం వల్ల అంతరాయం కలిగినప్పటికీ వేడుకలు ఆనందోత్సాహాలతో ముగిశాయి. 'సద్దుల' సంబురాల్లో భాగంగా మహిళలు తీరొక్క పూలతో ఉదయాన్నే బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం వీధుల్లో ఒక్కచోట చేరి ఆడి పాడారు. అనంతరం చెరువులు, కాలువలు, కుంటల్లో బతుకమ్మను నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ అంటూ వీడ్కోలు పలికారు. ముత్తయిదువలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. నగరంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ వై సునీల్ రావుతో కలిసి పలుచోట్ల బతుకమ్మ సంబురాలకు హాజరై, ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఆయన సతీమణి రజిత, చైతన్యపురి కాలనీలోని శ్రీ మహాశక్తి ఆలయ ప్రాంగణంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. రాంనగర్ రమా సహిత సత్యనారాయణ ఆలయం ఎదుట డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణీ హరిశంకర్, డివిజన్ మహిళలు బతుకమ్మ ఆడారు. ఆ తర్వాత మానేరు జలాశయం, మానకొండూర్, కొత్తపల్లి, చింతకుంట చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఆయా కార్పొరేటర్లు, యువజన సంఘాలు బతుకమ్మ నిమజ్జనానికి వాహనాలు సమకూర్చారు. మానకొండూర్ చెరువుకట్టపై బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాలతో సాగాయి. గ్రామస్తులతోపాటు కరీంనగర్ నుంచి సైతం మహిళలు అధిక సంఖ్యలో ఇక్కడికి వచ్చి బతుకమ్మ ఆడారు. మానకొండూర్ ఇన్‌చార్జి సీఐ కాంతాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది చెరువుకట్ట వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షించారు. కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించారు. హుజూరాబాద్ పట్టణ శివారులోని బతుకమ్మ మైదానం, జమ్మికుంట కళాశాల మైదానంలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించగా, ఆడబిడ్డలు జోరు వానలోనూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు వేర్వేరుగా హాజరయ్యారు. అందమైన బతుకమ్మలను పేర్చిన మహిళలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఇక్కడ మున్సిపల్ అధ్యక్షులు గందె రాధికాశ్రీనివాస్, తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, హుజూరాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు, అధికారులు ఉన్నారు. కొత్తపల్లిలో వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తిమ్మాపూర్‌లో మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి, పలు గ్రామాల్లో మహిళా మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. వీణవంక మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా చోట్ల మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, వైస్‌ఎంపీపీ లత-శ్రీనివాస్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు. గంగాధర మండలం మధురానగర్, బూరుగుపల్లిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బూరుగుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బూరుగుపల్లి గ్రామానికి చెందిన ముస్లిం మహిళ సుల్తానాబేగం తన నివాసంలో బతుకమ్మను పేర్చారు. కాగా, కులమతాలకు అతీతంగా ప్రతి ఏడాది బతుకమ్మను పేర్చుతున్న సుల్తానాబేగంను గ్రామస్తులు అభినందించారు. జిల్లా కేంద్రంలో రామడుగు మాజీ జడ్పీటీసీ వీర్ల కవిత, వెలిచాల మాజీ సర్పంచ్ వీర్ల సరోజన బతుకమ్మ సంబురాలను కనుల పండువగా జరుపుకొన్నారు. మానకొండూర్, సైదాపూర్, ఇల్లందకుంట, గన్నేరువరం, కరీంనగర్ మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వెన్కేపల్లి-సైదాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో బతుకమ్మ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం సైదాపూర్‌లో దుర్గామాత మండపాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శంకరపట్నం మండలంలో వర్షం కురువడంతో పలు గ్రామాల్లో ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లలో మహిళలు బతుకమ్మ ఆడారు. పలు గ్రామాల్లో లైట్లు, తదితర ఏర్పాట్లు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గంజ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హుజూరాబాద్‌లో బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

తులసి కోట ఆకారంలో పేర్చిన బతుకమ్మతో వావిలాలపల్లికి చెందిన యువతి

రాంచంద్రాపూర్‌కాలనీ రోడ్ నంబర్ 21లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మానకొండూర్: పెద్దచెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న యువతులు

జ్యోతినగర్‌లోని అపార్ట్‌మెంట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

రామడుగు మండల కేంద్రంలో..

తిమ్మాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితా దేవేందర్‌రెడ్డి, మహిళలు

కరీంనగర్ రూరల్ మండలం ఎలబోతారంలో..

కొత్తపల్లిలో..

రాంచంద్రాపూర్ కాలనీలో సాయిబాబా ఆలయం ఎదుట

చిగురుమామిడి: గునుకులపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

శంకరపట్నం: కన్నాపూర్‌లో..

గంగాధర: కొండన్నపల్లిలో ..

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **21 అక్టోబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxxx8361	కుర్మ ఈశ్వర్	126003.5	07-జూన్-24	22.64	22.18
2	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxxx2644	దుంపల ప్రదీప్	156112	24-సెప్టెంబర్-24	33.72	30.14
3	జగిత్యాల	xxxxxxxxxxxxx3900	కటకం హేమలత	34613	24-సెప్టెంబర్-24	8.2	8.1
4	జగిత్యాల	xxxxxxxxxxxxx3556	షేక్ షాజదా	37428	06-సెప్టెంబర్-24	10.5	9.2
5	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxx9987	కోదూరి సుధీర్ కుమార్	94685	26-ఆగస్టు-24	19.7	19.3
6	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxxx3109	గుగులోతు సురేష్ నాయక్	99797	04-ఆగస్టు-24	20	19.8
7	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxxx4752	మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్	63055	24-సెప్టెంబర్-24	14.9	14.7
8	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxx0786	నక్కా నాగరాజు	70065	15-మార్చి-24	13.51	11.76
9	జగిత్యాల	xxxxxxxxxxxx6170	మహమ్మద్ గౌసొద్దీన్	120227	26-ఆగస్టు-24	24.9	24.9
10	పెద్దపల్లి	xxxxxxxxxxxx6062	సుంకరి రూపా వాణి	133974	07-జూన్-24	23.6	23.12
11	పెద్దపల్లి	xxxxxxxxxxxx9027	గంటా రాజు	119770	24-సెప్టెంబర్-24	23.3	22.36
12	రామగుండం	xxxxxxxxxxxx5016	మల్లేష్ ఏల్పుల	45279	24-సెప్టెంబర్-24	9.5	9.31
13	రామగుండం	xxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస్	63263	07-జూన్-24	9.08	8.98

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

ఫోరం అధికార ప్రతినిధిగా రాసమల్ల

శంకరపట్నం, అక్టోబర్ 10: ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా కరీంపేట్ గ్రామానికి చెందిన రాసమల్ల శ్రీనివాస్‌ను నియమించినట్లు ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, సహకరించిన రాష్ట్ర సలహాదారు ఓరుగంటి ఆనంద్, జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోరం బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 10: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ అధ్యక్షతన పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించి జూలై 2023 నుంచి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కట్ట నాగభూషణాచారి, తిరుమలయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్

రాంనగర్, అక్టోబర్ 10: జిల్లా కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ చోరీలకు పాల్పడిన నిందితుడిని వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నాగ్‌పూర్ నుంచి కరీంనగర్ పట్టణానికి వచ్చిన రాకేశ్ హేమరాజ్ చౌరే తన ముగ్గురు స్నేహితులతో కలిసి మార్కెట్‌లో కూరగాయలు కొంటున్న వారి నుంచి ఏడు సెల్‌ఫోన్లు దొంగలించాడు. లింగంపల్లి శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో భాగంగా ఎస్ఐ రాజన్న తన సిబ్బందితో కలిసి రాకేశ్ హేమరాజ్ చౌరేను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడు ఉపయోగించిన కార్‌ను సీజ్ చేశారు.

చికిత్సపొందుతూ వివాహిత మృతి

వీణవంక, అక్టోబర్ 10: భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య పాల్పడిన ఓ వివాహిత.. దవాఖానలో చికిత్సపొందుతూ మృతి చెందింది. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. బేతిగల్‌కు చెందిన ఆకుల తిరుపను భర్త రాములు అనుమానం పేరిట నిత్యం శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన తిరుప 12రోజుల క్రితం ఇంట్లో ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. తిరుప తల్లి ఇడుమాల వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గీత కార్మికుల శ్రేయస్సే ధ్యేయం: మంత్రి పొన్నం

కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 10: గీత కార్మికుల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేస్తున్నదని రాష్ట్ర బీసీ, సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రామగుండం బైపాస్ రోడ్డులో గల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ గీత కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరెస్ట్ ట్రెక్కర్లతో రూపొందించిన ఈ కిట్లు సాంకేతికంగా ఎన్ఐటీ అప్రూవల్ పొందాయని, 1,500 కిలోల బరువును తట్టుకునేలా వీటిని తయారు చేశారన్నారు. తాటిచెట్టు ఎక్కిన వారి ప్రాణాలు రక్షించుకునేందుకు ఈ కిట్టు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్ మినహా వంద అసెంబ్లీ సెగ్మెంట్లలో 10వేల కిట్లు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. నమోదు చేసుకున్న 2లక్షల మంది గీత కార్మికులకు వీటిని అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. మానేరు నది పరీవాహక ప్రాంతంలో టూరిజం అభివృద్ధి జరగాలన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని మానకొండూర్, హుస్నాబాద్, మంథని సెగ్మెంట్లలో ₹180కోట్ల చొప్పున యంగిండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లు నెలకొల్పనున్నట్లు చెప్పారు. అంతకుముందు సెప్టీ కిట్లు పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీవో కే మహేశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణగౌడ్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, అక్టోబర్ 10: మానకొండూర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైంది. ఈ క్రమంలో స్కూల్ ఏర్పాటు కోసం యాదవులపల్లె శివారులో గల స్థలాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. శుక్రవారం స్కూల్ నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ భూమిపూజ చేయనున్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ విజయ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ప్రతి గీత కార్మికుడికీ కాటమయ్య రక్షణ కవచం అందిస్తాం


గీత కార్మికులకు రక్షణ కవచం అందజేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, అక్టోబర్ 10: నియోజకవర్గంలో గీత కార్మికులందరికీ ప్రభుత్వం రూపొందించిన కాటమయ్య రక్షణ కవచం అందించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని గీత కార్మికులకు పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మొదటి విడుతలో వచ్చిన కాటమయ్య రక్షణ కవచాలను గీత కార్మికులకు పంపిణీ చేశారు. అర్హులందరికీ రెండో విడుతలో రక్షణ కవచాలు అందిస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ అధికారి పూర్ణ, ఎక్సైజ్ సీఐ అశోక్, తహసీల్దార్ నవీన్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేశ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ ముద్దం మల్లేశం, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పట్టణాధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశ్వర్, పట్టణాధ్యక్షుడు ముద్దం తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల రక్షణ కోసమే సేఫ్టీ కిట్స్

తిమ్మాపూర్, అక్టోబర్ 10: ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని గీత కార్మికులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం కాటమయ్య రక్షణ కవచాలు(సేఫ్టీ మోకు) పంపిణీ చేశారు. గీత కార్మికుల శ్రేయస్సు కోసం కాటమయ్య రక్షణ కవచం అందిస్తున్నామన్నారు. దీనివల్ల వృత్తిపనిలో ప్రమాదాల నుంచి కాపాడుకోవచ్చని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మొరపల్లి రమణారెడ్డి, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ గౌడ్, పోలు రాము, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

వీణవంక, అక్టోబర్ 10: బేతిగల్ గ్రామంలో ఈ నెల 6న ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగియగా విజేతలకు ఎస్ఐ తిరుపతి బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి ఫ్రెండ్స్ ఎక్స్ ఐకి రూ.5 వేలు, రెండో బహుమతి ఎస్‌వీ వారియర్స్‌కు రూ.2500 నగదుతో పాటు షీల్డ్స్ అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామ్ టోని, రాకేశ్, గౌతంకృష్ణ, పోతుల రమేశ్, శ్యాం, స్నేహిత్, శ్రీధర్‌రావు, అఖిల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పేమెంట్ ఖాతా కూడా చెల్లుబాటు

కలెక్టరేట్, అక్టోబర్ 10 : ఉపకారవేతనాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు జతచేయాల్సిన బ్యాంకు ఖాతాల్లో పోస్టల్ పేమెంట్ ఖాతా కూడా చెల్లుబాటవుతుందని బీసీ సంక్షేమాధికారి ఎంఏ ప్రకాశ్ తెలిపారు. అర్హులైన విద్యార్థులు బ్యాంకు ఖాతాలు తెరిచి, దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు అవగాహన కల్పించాలని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

చొప్పదండి, అక్టోబర్ 10: పట్టణంలోని 4వ వార్డు పరిధిలో ప్రజల సౌకర్యం కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసినట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బుధవారం హైమాస్ట్ లైట్లను వార్డు ప్రజలందరితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 10: హుజూరాబాద్ సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని గురువారం జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో నిర్లక్ష్యం చేసిన పలువురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బిల్లులను పెండింగ్ లేకుండా పాస్ చేయాలని, అనినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా పని చేయాలన్నారు. విధి నిర్వహణలో అవినీతికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆలయాల నిర్మాణానికి అల్పోర్స్ అధినేత భారీ విరాళం

రామడుగు, అక్టోబర్ 10 : మండలంలోని గోపాల్‌రావుపేటలో హనుమాన్, ఊరి పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల పునర్నిర్మాణంలో భాగంగా అల్పోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి.నరేందర్‌రెడ్డి రూ.2,22,222 విరాళం అందించారు. భారీ విరాళం అందించడంపై ఆలయాల అభివృద్ధి కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, దాతల సహకారంతో గ్రామంలో హనుమాన్, ఊరి పోచమ్మ ఆలయాల నిర్మాణం స్లాబ్ వరకు వచ్చిందన్నారు.

గోపాలరావుపేటలో ఆలయాల నిర్మాణంకోసం విరాళం అందిస్తున్న అల్పోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి